News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :46 | ఖమ్మం | శనివారం, ఏప్రిల్ 5, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## జీవన ప్రమాణాలు పెంచే విధంగా మన విద్యా విధానం ఉండాలి

- ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం పాలసీ తయారు చేయాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశం
- క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఆచరణ సాధ్యమయ్యేలా పాలసీ ఉండాలన్న సీఎం
- జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచన



జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా విద్యా విధానం ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఒక పాలసీని రూపొందించాలని విద్యాశాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యా కమిషన్, విద్యాశాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు.క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా, ఆచరణ సాధ్యమయ్యేలా పాలసీ ఉండాలని ఆయన అన్నారు. జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు. భాషతో పాటు, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెంచేలా ఈ పాలసీ ఉండాలని అన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకాడబోదని ఆయన స్పష్టం చేశారు.

వివరాలు 2లో..



# బీజేపీలో రాముడి లొల్లి..
## రాజాసింగ్ vs కిషన్ రెడ్డి

- అంబర్ పేట నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థి శోభాయాత్ర
- తనకు పోటీగా పెట్టిస్తున్నారన్న గోషామహల్ ఎమ్మెల్యే
- హిందువుల ఐక్యతను చాటడమే తన లక్ష్యమని వెల్లడి
- గౌతం రావుకు టికెట్ కేటాయింపుపైనా అసంతృప్తి
- బీజేపీలో ముదురుతున్న వివాదం

బీజేపీలో రాముడి వివాదం నడుస్తోంది. ముఖ్యంగా కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డికి, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య వివాదం రోజు రోజుకూ పెరిగిపోతోంది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావును ప్రకటించడంపై రాజాసింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వీలైనప్పుడల్లా పరోక్షంగా కిషన్ రెడ్డిపై వ్యాఖ్యలు చేస్తున్నారు. గులాంగిరి చేసేటోళ్లకే పోస్టులు, టికెట్లు ఇస్తారా..? అని పేర్కొన్నారు. అన్ని పదవులూ మీ (సికింద్రాబాద్) పార్లమెంటు నియోజకవర్గానికే ఇస్తారా..? అంటూ కామెంట్ చేశారు. మిగతా సెగ్మెంట్ లో బీజే సీనియర్లు కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. అదే సమయంలో రాజాసింగ్ ఓ ఫ్లెక్సీని విడుదల చేశారు. తాను ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి సందర్భంగా నగరంలో శోభాయాత్ర నిర్వహిస్తానని, ఈ సారి గౌతం రావు ఆధ్వర్యంలో అంబర్ పేట నుంచి మరో యాత్ర చేయిస్తున్నారని పేర్కొన్నారు. తనకు పోటీగానే ఈ శోభాయాత్ర పెట్టిస్తున్నారని

వివరాలు 2లో..

## పాంబన్ వంతెన.. ప్రారంభానికి సిద్ధం

రేపు జాతికి అంకితం చేయనున్న ప్రధాని మోదీ



దేశంలో మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి ప్రారంభానికి ముస్తాబైంది. తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో రూ.535 కోట్లతో అధునాతన సాంకేతిక విధానంతో నూతనంగా నిర్మించిన పాంబన్ వంతెనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 6న జాతికి అంకితం చేయనున్నట్లు దక్షిణ

వివరాలు 2లో..

## కాంగ్రెస్ నేతకు గుండెపోటు.. సీపీఆర్ చేసి కాపాడిన ఎమ్మెల్యే

- భద్రాచలంలో గుండెపోటుతో ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన కాంగ్రెస్ నేత
- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సీపీఆర్ చేయడంతో తప్పిన ప్రాణాపాయం
- మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన సందర్భంగా భద్రాచలానికి కాంగ్రెస్ నేతలు

వివరాలు 2లో..



## కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనయ్..

మజ్లిస్‌ను గెలిపించేందుకే ఎమ్మెల్సీ పోటీకి దూరం

- వారి కుమ్మక్కు రాజకీయాలకు ఇదే నిదర్శనం
- త్వరలోనే ఆరెండు పార్టీలు కలిసే బహిరంగ సభకు ప్లాన్?




రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయంటూ భారతీ య జనతా పార్టీ చేస్తున్న ఆరోపణలు నిజమేనని తేలిపో యిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఆ రెండు పార్టీల మధ్య ఫెవికాల్ బంధం మరోసారి బట్టబయలైందన్నారు. 'మొన్న డీలిమిటేషన్ పేరుతో ఒక్కటయ్యారు.

వివరాలు 2లో..

## ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతాం

- నిబంధనలకు విరుద్ధంగా, ఏకపక్షంగా ప్రభుత్వం వెలుతోందని విమర్శ
- రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్లతో తెలంగాణకు నష్టం వాటిల్లుతోందని వ్యాఖ్య
- ఏపీ తీరుతో సాగునీరు, తాగునీటికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న నీటి ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, ఏకపక్షంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్ల ప్రాజెక్టుల వల్ల తెలంగాణకు నష్టం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ



వివరాలు 2లో..

## ఏపీ హైకోర్టులో టీటీడీకి రిలీఫ్

- తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడిగా ఉన్న శ్రీనివాస దీక్షితులు
- తనను తిరుమల శ్రీవారి ఆలయం ప్రధాన అర్చకుడిగా బదిలీ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్
- టీటీడీ పాలనాపరమైన అంశాల్లో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు



వివరాలు 2లో..

## టీజీపీఎస్‌సీ... గ్రూప్ 1 నియామకాలకు లైన్ క్లియర్

- జీఓ 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు
- జీఓ 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ అత్యున్నత న్యాయస్థానానికి గ్రూప్ 1 అభ్యర్థులు
- తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసిన వైనం



తెలంగాణలో గ్రూప్ 1 నియామకాలకు లైన్ క్లియర్ అయింది. తెలంగాణ సర్కార్ జారీ చేసిన జీఓ 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీఓ 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులు అత్యున్నత

వివరాలు 2లో..

## హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికకు నాలుగు నామినేషన్లు..

పోటీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ దూరం




హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ గడువు ఏప్రిల్ 4 సాయంత్రం 5 గంటలతో ముగిసింది. బీజేపీ తరపున గౌతం రావు , ఎంఐఎం తరపున మీర్జా రియాజ్ ఉల్ హసన్ నామినేషన్ దాఖలు చేశారు. వీరిద్దరితో పాటు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం నలుగురు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎమ్మెల్సీకి నామినేషన్ వేయలేదు. కాంగ్రెస్ మద్దతుతో ఎంఐఎం ఏకగ్రీవం అవుతుందనుకున్న సమయంలో బీజేపీ పోటీకి దిగింది. బీజేపీ నామినేషన్ వేయడంతో ఎమ్మెల్సీ పోలింగ్ అనివార్యమైంది.

వివరాలు 2లో..

## ఏపీలో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. టీడీపీ , జనసేన , బీజేపీ( కోసం కష్టపడి పని చేసి పదవులు కోసం ఆశలు పెట్టుకున్నవారికి గుడ్ న్యూస్ తెలిపారు. గత ఎన్నికల్లో సీట్లు రాకపోయినా ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం చాలా మంది కీలక నేతలు తీవ్రంగా కృషి

వివరాలు 2లో..






## ఎమ్మెల్సీగా నాగబాబు తొలి అధికారిక కార్యక్రమం...

పోటాపోటీగా నినాదాలు చేసిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

- గొల్లప్రోలులో అన్న క్యాంటీన్ ప్రారంభించిన నాగబాబు
- ఫ్లెక్సీలో టీడీపీ నేత వర్మ ఫొటో లేకపోవడంతో టీడీపీ శ్రేణుల రచ్చ
- జై వర్మ, వర్మ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు

వివరాలు 2లో..

# పోలవరంపై కేంద్రంతో రాజీపడ్డ చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

సామర్థ్యతో ప్రాజెక్ట్ ను వినియోగించుకునే అవకాశం ఉంటుంది. కృష్ణాడెల్టాకు కావాల్సిన 80 టీఎంసీలు, గోదావరి డెల్టా స్థిరీకరణ, విశాఖపట్నంలోని పారిశ్రామిక అవసరాలకు నీటిని, ఉత్తరాంధ్రకు తాగునీటిని అందించాలంటే ఖచ్చితంగా పోలవరం ఎత్తు 45.72 మీటర్లు ఉండాల్సిందే. అప్పుడే రిజర్వాయర్‌లో 194.6 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఏర్పడుతుంది.

**జలశక్తి వార్షిక నివేదికపై స్పందించండి**

తాజాగా 41.15 మీటర్లకే ప్రాజెక్ట్ ఎత్తును పరిమితం చేస్తూ, దానికి మాత్రమే నిధులు ఇస్తామని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ తన వార్షిక నివేదికలో స్పష్టం చేసింది. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం అంగీకారం తెలిపారు. దీనికి గానూ రూ.12,157.53 కోట్లు ఇచ్చి ప్రాజెక్ట్ బాధ్యత నుంచి తప్పుకుంటున్నామని జలశక్తి శాఖ పేర్కొంది. ఇది తప్పని రాష్ట్రప్రభుత్వం చెప్పగలదా? తెలుగుదేశంకు వంతపాడే ఈనాడు, ఆంధ్రజ్యోతి దీనిని ఖండిస్తూ కథనం రాయగలవా? ప్రాజెక్ట్‌ను 45.72 మీటర్లకు ప్రాజెక్ట్ నిర్మాణం చేయాలంటే దానికి ఇంకా రూ.25వేల కోట్లు కేంద్రం ఇవ్వాల్సి ఉంది. దీనిని ఇవ్వడం కుదరదని కేంద్రప్రభుత్వం చేతెలెత్తేస్తే, సీఎం చంద్రబాబు దానికి అంగీకరించారు. పోలవరం పోయినా ఫరవాలేదు, ఆయనకు ఉన్న సొంత ప్రయోజనాలే ముఖ్యం. ఇది ఇలా ఉంటే కొత్తగా బనకచర్ల, గేమ్‌ఛేంజర్ అంటూ మరో కొత్త డ్రామాకు చంద్రబాబు తెరతీశారు. గోదావరిడెల్టా స్థిరీకరణకు కూడా నీరు అందించలేని స్థితికి పోలవరం ప్రాజెక్ట్‌ను తీసుకువస్తున్నారు. దీనిమీద గతంలోనే చాలాసార్లు మా ఆందోళనలను వెల్లడించాం. పోలవరం ఎత్తును తగ్గించేస్తున్నారంటే, లేదు తరువాత దీనిని మేం పూర్తి చేస్తామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి రామానాయుడు సమర్థించుకుంటున్నారు. రాష్ట్రం కాదు నిధులు ఇచ్చే కేంద్రంతో ఈ మాట చెప్పించాలని డిమాండ్ చేస్తే వారి నుంచి ఎటువంటి సమాధానం లేదు. చాలా దుర్మార్గమైన విధానాలకు పాల్పడుతున్నారు. ముగ్గురు కేంద్రమంత్రులు ఉండి కూడా రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కనీసం మాట్లాడటం లేదు. పోలవరం ప్రాజెక్ట్‌కు వెన్నుపోటు పొడుస్తున్నారు. పోలవరం అనేది స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి గారి కల. ఈ రాష్ట్ర ప్రజల జీవనాడి. కేవలం 115.44 టీఎంసీలకు పరిమితమయ్యే పరిస్థితిని తీసుకువస్తున్నారు. దీనిపై పవన్ కళ్యాణ్ నోరు విప్పాలి.

**డైవర్షన్ పాలిటిక్స్‌లో షర్మిలమ్మదే సింహభాగం**

చంద్రబాబు ఎప్పుడు ఇబ్బందుల్లో ఉన్నా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతుంటారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ రాజ్యసభలో వైయస్ఆర్‌సీపీ విప్ జారీ చేసింది. ముస్లింలకు అండగా ఉంటామనే మా నిర్ణయాన్ని పార్లమెంట్ సాక్షిగా గట్టిగా వినిపించాం. అదే క్రమంలో తెలుగుదేశం ముస్లింలకు అన్యాయం జరిగేలా రాజ్యాంగ విరుద్దంగా చేసిన వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలికి మైనార్టీల ఆగ్రహానికి గురయ్యింది. దీని నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి చంద్రబాబు తన రాజకీయ కుతంత్రాన్ని అమలు చేస్తున్నారు. చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌లో షర్మిలమ్మ సింహభాగంను పోషిస్తున్నారు. మొన్న వరదల విషయంలో కూడా చంద్రబాబును కాపాడటానికి షర్మిలమ్మను డైవర్షన్ పాలిటిక్స్ కింద ప్రయోగించారు.

**చంద్రబాబు చేతుల్లో కీలుబొమ్మ**

రాజకీయంగా వైయస్ జగన్ గారితో పోటీ పడాల్సిన అవసరం షర్మిలమ్మకు లేదు. వైయస్ఆర్ మరణం తరువాత కాంగ్రెస్, చంద్రబాబులు కలిసి చేసిన దుర్మార్గమైన రాజకీయాల వల్ల వైయస్ జగన్ పదహారు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. అలాంటి కాంగ్రెస్‌తో షర్మిలమ్మ చేతులు కలిపారు. తొలుత తెలంగాణలో సొంత పార్టీ పెట్టి, తరువాత కాంగ్రెస్‌లో చేరి, అక్కడి నుంచి ఏపీకి వచ్చి వైయస్ జగన్ పై యుద్ధం ప్రకటిస్తున్నారు. మీకు ఆస్తుల తగాదా ఉందా? రాజకీయ తగాదా ఉందా? లేదా రాజకీయంగా చంద్రబాబుకు సహాయం చేయాలనే కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నా రా? చంద్రబాబు చేతుల్లో కీలుబొమ్మలా మారారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయాలనుకున్నప్పుడల్లా షర్మిలమ్మ వచ్చి మాట్లాడుతున్నారు. లడ్డూ వ్యవహారం సీరియస్ గా ఉన్నప్పుడు షర్మిలమ్మ వచ్చి వేరే అంశాలతో విషయాన్ని డైవర్ట్ చేశారు. ఆస్తి తగాదాలు ఉంటే కోర్ట్‌లో తేల్చుకోవాలి. ఎప్పుడైనా మీకు కంపెనీలో వాటాలు ఉన్నట్లు మీరు చూశారా? వివాహం జరిగి పాతికేళ్ళ కిందట వెళ్ళిపోయిన చెల్లెలుకు వాటాలు ఇస్తారా? చంద్రబాబుకు కూడా ఇద్దరు చెల్లెల్లు ఉన్నారు. హెరిటేజ్‌లో వారికి వాటా ఇస్తారా? వైయస్ఆర్ మరణం తరువాత వైయస్ జగన్‌కు చెందిన అన్ని ఆస్తులపైనా కేసులుండి అటాచ్ చేశారు. ఆ కేసులు తేలకుండానే నాకు ఆస్తిలో వాటాలు ఇవ్వాలని ఎలా అడుగుతున్నారు? అన్నకు ఇష్టం అయితే, ప్రేమ ఉంటే వాటా ఇస్తారే తప్ప హక్కుగా మీకు వాటాలు ఎలా ఇస్తారు? ఇప్పటికే కోర్ట్‌కు వెళ్ళారు. అక్కడ తేల్చుకోవాలే తప్ప వ్యక్తిగత కక్షతో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌కు పావుగా ఉపయోగపడటం దురదృష్టకరం. షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వ్యవహరించాలే తప్ప, వైయస్ జగన్ గారిని వేధించడమే లక్ష్యంగా పనిచేయడం సరికాదు. ఎన్నికల సమయంలో వైయస్ జగన్ గారికి దెబ్బ తగిలితే దానిపైన కూడా షర్మిలమ్మ చేసిన వ్యాఖ్యానాలు అందరినీ బాధించాయి. షర్మిలమ్మ నైతికతను ప్రశ్ని స్తున్నాం. వైయస్ఆర్ మరణం తరువాత కాంగ్రెస్‌పార్టీ వ్యవహరించిన తీరు, వైయస్ జగన్‌ను పదహారు మాసాలు జైలుపాలు చేసిన కక్షసాధింపులు చూసి కూడా ఆ పార్టీలో ఎలా చేరారు? ఇదేనా మీ చిత్తశుద్ధి?

# ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతాం

- మొదటి పేజి తరువాయి

వైఖరితో తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు, తాగునీటికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం**

సన్నబియ్యం పంపిణీ ఒక చరిత్రాత్మక నిర్ణయమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఈ పథకానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఆయన అన్నారు. దాదాపు 80 శాతం మంది పేదలు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల ఇళ్లలో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలని ఆయన సూచించారు. శ్రీరామ నవమి రోజున భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక లబ్ధిదారుడి నివాసంలో భోజనం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. సన్నబియ్యం పంపిణీలో అవకతవకలకు ఏమాత్రం ఆస్కారం ఉండకూడదని ఆయన అధికారులను ఆదేశించారు.

# రాజ్యాంగ విరుద్ద వక్ఫ్ బిల్లుకు చంద్రబాబు మద్దతిచ్చారు

వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతివ్వడం పై ముస్లిం సమాజం ఆగ్రహంగా ఉందని గ్రహించిన చంద్రబాబు దాని నుంచి దృష్టి మళ్ళించేందుకు తాజాగా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడు తున్నారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ

రాజ్యసభలో వైయస్ఆర్‌సీపీ వక్ఫ్ సవరణ బిల్లు సందర్భంగా విప్ జారీ చేయలేదంటూ చంద్రబాబు తన పచ్చమూకతో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారానికి తెగబడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన నాటి నుంచి నిన్నటి అప్పులు, నేటి వక్ఫ్ సవరణ బిల్లు వరకు చంద్రబాబు అబద్దాలకు అంతు లేకుండా పోతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆయన ఇంకా ఏమన్నారంటే...**

టీడీపీ అధినేత చంద్రబాబు తాజాగా మరోసారి మైనార్టీలకు వెన్నుపోటు పొడిచారు. ఎన్నికల్లో వారిని ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. మైనార్టీలకు నష్టం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించను అని ఎన్నికల సమయంలో ఘంటాపథంగా చెప్పారు. తాజాగా వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలకడం ద్వారా తన నిజస్వరూపాన్ని బయటపెట్టుకున్నారు. టీడీపీ చేసిన ద్రోహాన్ని ముస్లిం మైనార్టీలు చర్చించుకుంటున్నారు. ముస్లింలు దీనిపై ప్రశ్నిస్తుండటంతో చంద్రబాబు తనకు అలవాటు అయినా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడ్డారు. రాజ్యసభలో వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ ఎంపీలకు వైయస్ఆర్‌సీపీ విప్ జారీ చేయలేదని, బిల్లుకు అనుకూలంగా ఓటు వేసిందంటూ తప్పుడు వార్తలను సోషల్ మీడియాలోప్రచారం చేయిస్తున్నారు. టీడీపీ అనుకూల జర్నలిస్ట్‌లతో ఈ తప్పుడు వార్తలను పెద్ద ఎత్తున వైరల్ చేయిస్తున్నారు. చాలా స్పష్టంగా వైయస్ఆర్‌సీపీ రాజ్యసభలో జారీ చేసిన విప్‌ను కూడా ఈ మీడియా సమావేశంలో ప్రదర్శిస్తున్నాను. గతంలోనే ఈ బిల్లును వైయస్ఆర్‌సీపీ పూర్తిగా వ్యతిరేకిస్తోందని పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ చాలా స్పష్టంగా చెప్పారు. రాజ్యాంగ విరుద్దమైన ఈ బిల్లుకు పార్లమెంట్ రెండు సభల్లోనూ వైయస్ఆర్‌సీపీ వ్యతిరేకంగా ఓటు వేయడం దేశం మొత్తం చేసింది. మైనార్టీలకు వైయస్ఆర్‌సీపీ అండగా ఉంటుందని, వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్దమంటూ పార్టీ ఎంపీ, పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి రాజ్యసభలో మాట్లాడిన మాటలను దేశమంతా టీవీల్లో చూసింది. వాస్తవాలు ఇలా ఉంటే చంద్రబాబు మాత్రం అబద్దాలతో విషం చిమ్మే కార్యక్రమాన్ని తనకు అనుకూల మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారు.

**అబద్దాలతోనే బాబు రాజకీయ జీవితం**

ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన నాటి నుంచి నిన్నటి అప్పులకు సంబంధించిన అబద్దాల నుంచి నేటి పీ4 కార్యక్రమం వరకు అన్ని చంద్రబాబు చెప్పిన పచ్చి అబద్దాలే. ఎన్నికలకు ముందు ప్రభుత్వ అప్పులు

రూ. 14 లక్షల కోట్లు అంటూ పదేపదే చెప్పాడు. ఇప్పుడు రూ.పది లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని అన్నారు. ఆధారాలు చూపమంటే ముఖం చాటేస్తున్నారు. మొత్తం రాష్ట్ర అప్పులు రూ.5.62 లక్షల కోట్లు అని కేంద్రప్రభుత్వం తేల్చి చెప్పింది. పీ4కి సంబంధించి సమాజంలో 20 శాతం పేదలను పదిశాతం సంపన్నుల ద్వారా పేదరికం నుంచి బయటకు తీసుకువస్తానని చంద్రబాబు చెప్పుకుంటున్నారు. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే దానిలో 1.41 కోట్ల కుటుంబాలు తెల్లరేషన్ కార్డు అంటే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు. అంటే 90 శాతం పేదవారే ఉన్నారు. కేవలం 8.60 లక్షల కుటుంబాలు మాత్రమే ఆదాయపన్ను కడుతున్నాయి. వాస్తవాలు ఇలా ఉంటే చంద్రబాబు దీనికి విరుద్దంగా ఎలా అబద్దాలు చెబుతున్నారు? మొత్తం చంద్రబాబు రాజకీయ జీవితమే అబద్దాలతో నిండిపోయింది. దానికి కొనసాగింపే తాజాగా వక్ఫ్ సవరణ బిల్లుకు వైయస్ఆర్‌సీపీ విప్ జారీ చేయలేదని చెప్పడం.

## ఏపీలో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

- మొదటి పేజి తరువాయి

చేశారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల గెలుపుల్లో ప్రధాన పాత్ర పోషించారు. అయితే వీరందరినీ దృష్టిలో ఉంచుకున్న చంద్రబాబు, పవన్ ఇప్పటికే కొందరికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవులు కట్టబెట్టారు.

ఇప్పుడు మరికొన్ని పదవులకు నేతలను నియమించారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఆ లిస్టును విడుదల చేశారు. తాజాగా 38 మార్కెట్ కమిటీలకు చైర్మన్లను నియమించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలకు 31 పదవులు, జనసేనకు 6, బీజేపీకి ఒక స్థానం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇంకా కొన్ని మార్కెట్ కమిటీలు మిగిలి ఉండటంతో వాటిని కూడా త్వరలోనే భర్తీ చేయనున్నారు. ఈ మేరకు కసరత్తులు చేయనున్నారు. తాజా జాబితాలో పేర్లు లేని నేతలు మిగిలిన పోస్టుల్లోనూ తమకు అవకాశం దక్కుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## ఎమ్మెల్సీగా నాగబాబు తొలి అధికారిక కార్యక్రమం... పోటాపోటీగా నినాదాలు చేసిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

జనసేన ఎమ్మెల్సీ నాగబా బు తన తొలి అధికారిక కార్యక్ర మంలో పాల్గొన్నా రు. పిఠాపు రం నియోజక వర్గంలోని గొల్లప్రోలు మండలంలో

ఈరోజు ఆయన పర్యటించారు. గొల్లప్రోలు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అన్న క్యాంటీన్ ను నాగబాబు ప్రారంభించారు. అన్న క్యాంటీన్ ప్రారంభం సందర్భంగా అక్కడ కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటీపోటీగా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ శ్రేణులు, జై జనసేన అంటూ జనసేన శ్రేణులు నినదించాయి. అన్న క్యాంటీన్ దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో టీడీపీ నేత వర్మ ఫొటో లేదు. దీంతో ఆయనకు మద్దతుగా టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఎవరి పార్టీ జెండాలతో ఆ పార్టీ కార్యకర్తలు హడావుడి చేశారు.

మరోవైపు ఈ కార్యక్రమానికి వర్మను ఆహ్వానించినప్పటికీ ఆయన దూరంగా ఉన్నారు. వేరే కార్యక్రమాలు ఉండటం వల్ల క్యాంటీన్ కార్యక్రమానికి తాను రావడం లేదని వర్మ తెలిపారు. మరోవైపు కార్యక్రమం ముగిసిన తర్వాత నాగబాబు కారు ఎక్కుతుండగా... జై వర్మ, వర్మ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. అయితే, నాగబాబు ఇవేమీ పట్టించుకోకుండా వెళ్లిపోయారు.

## హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికకు నాలుగు నామినేషన్లు..

- మొదటి పేజి తరువాయి

ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా..25న కౌంటింగ్ జరగనుంది.మరోసారి తనకు అవకాశం ఇచ్చిన ఎంఐఎం పార్టీకి ధన్యవాదాలు తెలిపారు ఆ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హసన్. ప్రజలకి సేవ చేసే అవకాశం వచ్చినందుకు సంతోషకరమన్నారు. బీజేపీ నామమాత్రంగా పోటీలో ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలో ఎంఐఎందే విజయమని చెప్పారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికకు బీజేపీ తరుపున నామినేషన్ దాఖలు చేశానన్నారు ఆ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతం రావు. అందరు సభ్యులు పార్టీలకు అతీతంగా తనకు ఓటు వేయాలని కోరారు. ఎంఐఎంకి వ్యతిరేకంగా బీజేపీ పోటీలో ఉంటుందన్నారు. ఎంఐఎం దురాగతాలకు వ్యతిరేకంగా బీజేపీని బలపర్చాలని కోరారు.

## టీజీపీఎస్సీ... గ్రూప్ 1 నియామకాలకు లైన్ క్లియర్

- మొదటి పేజి తరువాయి

న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. కాగా, దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీఓ 55 కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 28న తెలంగాణ సర్కార్ జీఓ 29ను జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిటిషన్ కొట్టివేతతో గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగిపోయింది. ఇక ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ఉండనుంది.

## కాంగ్రెస్ నేతకు గుండెపోటు.. సీపీఆర్ చేసి కాపాడిన ఎమ్మెల్యే

భద్రాచలంలో గుండెపోటుతో ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన కాంగ్రెస్ నేతను స్థానిక ఎమ్మెల్యే, డాక్టర్ తెల్లం వెంకట్రావు సీపీఆర్ చేసి రక్షించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన సందర్భంగా పార్టీకి చెందిన నేతలంతా భద్రాచలానికి వచ్చారు. ఈ సమయంలో ఒక కాంగ్రెస్ నేత ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలాడు. దీంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తక్షణమే స్పందించి సీపీఆర్ చేయడంతో ప్రాణాపాయం తప్పింది. అనంతరం కాంగ్రెస్ నేతను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనయ్..

- మొదటి పేజి తరువాయి

వక్ఫ్ బోర్డు బిల్లుపై కాంగ్రెస్ తో కలిసి కేంద్రానికి వ్యతిరేకంగా ఓటేశారు.

మజ్లిస్ ను గెలిపించేందుకు రెండు పార్టీలు హైదరాబాద్?ఎమ్మెల్సీ పోటీకి దూరమమయ్యాయి. ఇక బీఆర్ఎస్ అవినీతి కేసుల సంగతి సరేసరి.. నీరుగార్చేశారు. వారి కుమ్మక్కు రాజకీయాలకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? త్వరలో తెలంగాణలో కలిసే బహిరంగ సభను నిర్వహించబోతున్నాయి. ఈసభ ఏర్పాట్లు రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నయ్. ఎవరిని పిలవాలో కలిసే డిసైడ్ చేస్తున్నయ్' అని అన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కార్యక్రమం

- మొదటి పేజి తరువాయి

ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ పథకం కోసం రూ. 9 వేల కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధి పొందిన కంపెనీలు హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు కుదర్చుకుంటున్నామని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ సూచన మేరకు నేదురమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని, నేడు ఐటీ రంగం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీలో మరిన్ని కంపెనీలు ఏర్పాటయ్యేలా కృషి చేస్తామని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను విస్తరిస్తే మరిన్ని పెట్టుబడులు వస్తాయని, దాని ద్వారా ఉపాధి కూడా పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఏపీ హైకోర్టులో టీటీడీకి రిలీఫ్

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయ ప్రధాన అర్చక పదవి నుంచి తనను తిరుమల శ్రీవారి ఆలయం ప్రధాన అర్చకుడిగా బదిలీ చేయాలంటూ పెద్దింటి కుటుంబానికి చెందిన శ్రీనివాస దీక్షితులు వేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. శ్రీనివాస దీక్షితులు పిటిషన్ పై ఈరోజు విచారణ జరిపిన హైకోర్టు... టీటీడీ పాలనాపరమైన అంశాల్లో జోక్యం చేసుకోలేమని తెలిపింది. టీటీడీ ఎక్కడ విధులు కేటాయిస్తే అక్కడ ఉద్యోగిగా విధులు నిర్వహించాలని శ్రీనివాస దీక్షితులుకు ఆదేశాలు జారీ చేసింది.

## బీజేపీలో రాముడి లొల్లి..

- మొదటి పేజి తరువాయి

పేర్కొన్నారు. అందుకే గౌతం రావుకు టికెట్ కేటాయించారని పేర్కొన్నారు. తన ఉద్దేశం హిందువుల ఐక్యతను చాటడమని అన్నారు. తాను ప్రతి ఏటా నిర్వహించే శోభాయాత్రను నిర్వీర్యం చేసేందుకే మరో యాత్ర పెట్టిస్తున్నారంటూ పేర్కొన్నారు. 'మీరు కాదు మీ అయ్యలు వచ్చినా నా దగ్గరికి వచ్చే రామ భక్తులను ఆపలేరు' అంటూ కామెంట్ చేశారు.

## పాంబన్ వంతెన.. ప్రారంభానికి సిద్ధం

- మొదటి పేజి తరువాయి

రైల్వే శుక్రవారం ప్రకటనలో తెలిపింది. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఈ కార్యక్రమాన్ని శ్రీరామనవమి రోజున మధ్యాహ్నం 12.45 సమయంలో ప్రధాని పాంబన్ నుంచి రిమోట్ పద్ధతిలో వంతెన వర్టికల్ లిఫ్ట్ మెకానిజాన్ని ప్రారంభిస్తారు. అనంతరం రామేశ్వరం నుంచి తాంబరానికి ప్రత్యేక రైలు పరుగులు తీయనుంది. బహిరంగ సమావేశంలో పాల్గొని రూ.8,300 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపన, పూర్తయిన పనులను ప్రారంభిస్తారు. తర్వాత ప్రధాని రామేశ్వర ఆలయాన్ని సందర్శించి జ్యోతిర్లింగాల వద్ద పూజలు నిర్వహిస్తారు.

## నిరుపేద కుటుంబలకు, ఆపద హస్తం మండల్ అధ్యక్షుడు నవీన్



**ఏప్రిల్ 04 (సి కె న్యూస్ ) చేగుంట:** చేగుంట మండల్ మాక్కరాజ్ గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని శుక్రవారం నాడు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ, కార్యక్రమాన్ని మక్కారాజ్ పేట గ్రామంలో సన్న బియ్యం అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ వారు మాట్లాడుతూ
ప్రతిపేద వాళ్ళ సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తో అన్నం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించరాని వారు చెప్పడం జరిగింది, ఆయన ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక నిర్ణయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రేషన్ కార్డులను, అందజేస్తామన్నారు. ఆహార భద్రత కార్డులోని ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున, అంత్యోదయ కార్డు ఒక్కంటికి 35 కిలోలు చొప్పున, అన్నపూర్ణ కార్డు ఒక్కంటికి 10 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి మాదవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, ఉపాధ్యక్షులు జామల్ పూరి రాజారామ్,మండల యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,కార్యక్రమంలో డీలర్ శ్రీను,జింక శ్రీనివాస్, యాదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలనర్స్, మొగులయ్య, స్వామి, తలారి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## అరూరు గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన గ్రామ పెద్దలు.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 4.**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం) ఆరూరు గ్రామం వలిగొండ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా, శుక్రవారం రోజున సన్న బియ్యంకార్యక్రమం ప్రారంభించి పంపిణీ చేయడం జరిగినది.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జినుకలదానయ్య అరూరు పాల సొసైటీ చైర్మన్ రెబ్బస్ సత్యనారాయణ సింగిల్ విండో డైరెక్టర్ఆవుల స్వామి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి సిపిఐ వలిగొండ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మాజీ సర్పంచ్ చెమ్మయ్య గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ తుమ్మల సంతోష్ కుమార్ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్ సింగల్ విండోఆవుల స్వామి గడ్డల నరసింహ ఆవుల అంజయ్య జినుకలఉదేశ్గడ్డల కొమురయ్య ఎలిమినేటి పెంటయ్య పూడూరుమల్లేశం రేషన్ షాప్ డీలరు పురుమ అంజయ్య మరియు మహిళలు పాల్గొన్నారు.

## మొగిలిపాక గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 4.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మా ప్రియతమా నాయకులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.
ఆదేశాల మేరకు ఈరోజు మొగిలిపాక గ్రామం లో రేషన్ షాప్ దగ్గర సన్న బియ్యం ప్రారంభం చేసి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మామిడి సత్తిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్, యాస అంజిరెడ్డి,మొగిలి పాక పాపయ్య మరల మల్లేశం మహంకాళి సిద్దయ్య చారి జడిగె వెంకన్న పబ్బు నరసింహ చన్నారం మహేష్, రేషన్ డీలర్ మర్ల శ్రీశైలం ,గ్రామస్తులు మహిళలు పాల్గొనడం జరిగింది.

# వైద్య సేవలపై రోగులకు నమ్మకం కల్పించాలి

- మెరుగైన వైద్య సేవలు అందించాలి.
- వైద్యులు దేవులతో సమానం.
- వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి.
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.



**సి కె న్యూస్ ప్రతినిధి:**పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్న రోగులకు వైద్యం అందిస్తున్న డాక్టర్లపై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.
జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లా లో పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్ , మెడికల్ ఆఫీసర్స్, ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్, జిల్లా వైద్య నిపుణులు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, సిబ్బందితో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి
జిల్లా లో రోగులకు అందిస్తున్న వైద్యం పై పి హెచ్ సి ల వారిగా సమీక్షించారు.
ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలే మనకు దేవుళ్ళుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు, ప్రేమ ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల
నమ్మకం కలుగుతుందని అన్నారు.
గ్రామీణ ప్రాంతాల ప్రజలు డాక్టర్లను దేవుళ్ళుగా భావిస్తారని తెలిపారు.
ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు దేవుళ్ళతో సమానమని, వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందించిన పక్షంలో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరనీ, రోగులు ప్రైవేట్ ఆస్పత్రులు పోకుండా సేవలందించాలని అన్నారు. జిల్లాలో ములుగు, ఏటూరు నాగారంలో ప్రధాన ఆస్పత్రిలో ఉన్నాయని, ప్రధాన ఆస్పత్రులతో పాటు ఇతర ఆసుపత్రులలో యువ వైద్యులు ఉన్నారని మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది జవాబు తనంగా ఉంటూ వైద్య సేవలను కొనసాగించాలని, ప్రతి మండల కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలనే అన్నారు. అత్యవసర సమయాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి 108 సిబ్బంది 15 నిమిషాలలో ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించాలని అన్నారు.
ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల తీసుకునే జాగ్రత్తల పట్ల ఆరోగ్యశాఖ అవగాహన కార్యక్రమాలను చేయాలని , ఆరోగ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలను నిర్వహించుకుని జిల్లాలో చేయవలసిన సేవలను సమీక్షించుకోవాలని జిల్లా అధికారులను సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమకూర్చవాల్సిన మౌలిక సదుపాయాల పై నివేదిక సమర్పించాలని, నిధులను మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు.
జిల్లా పేరును వైద్య సేవలో రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని మంత్రి కోరారు.
జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ ఎండాకాలంలో ఏర్పడే ఆరోగ్య సమస్యలకు తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మందుల కొరత ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని నిధులను మంజూరు చేసి మందులను సమకూరుస్తామని అధికారులకు తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఆప్యాయతతో పలకరించి, మెరుగైన వైద్య సేవలను అందించాలని, సమస్యల పట్ల వారికి ఓపికతో అవగాహన కల్పించి తదుపరి వైద్య సేవల పట్ల వివరించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ రణధీర్ జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ డాక్టర్ ప్రేమ్ సింగ్ గైనకాలజిస్టులు ఆర్థోపెడిక్స్ జనరల్ మెడిసిన్ ఛాతి
వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు చర్మ వైద్య నిపుణులు మరియు డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,
పూర్ణ సంపత్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## అరూరు గ్రామంలో ఉచిత సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన గ్రామ పెద్దలు నాయకులు.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 4:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి యాదాద్రి జిల్లా కాంగ్రెసు పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ప్రారంభించారు.
.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ ,సీనియర్ నాయకులు బండారు నరసింహారెడ్డి , మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు మాజీ సర్పంచ్లు జింకల దానయ్య , చెమ్మాయ,పోలపాక నరసింహ ,యాదవ సంఘం అధ్యక్షులు కశిర బోయిన లింగయ్య ,మాజీ సిపిఐ జిల్లా కార్యదర్శి పోలపాక యాదయ్య, మచ్చగిరి గుట్ట డైరెక్టరులు కోడితాల కరుణాకర్ ,బండి రవి, ముదిరాజ్ సంఘం కార్యదర్శి పిట్టల సుధాకర్ దామర అనంత చారి గౌడ సంఘం అధ్యక్షులు బాల శంకర్ వార్డు పాల సంఘం అధ్యక్షుడు రెబ్బ సత్యనారాయణ , ,మెంబర్ మాజీ వేముల ఎట్టయ్య ,ఐలపాక సామి ,ఎర్ర సాయి గౌడ్, కందుకూరు సంజీవ, మర్రి ముత్యాలు పాల సంఘం డైరెక్టర్ రెబస్ సత్తయ్య ,బుర్ర శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రేఖ మత్స్యగిరి , పాక నరసింహ , రేషన్ డీలర్లు కాదరి శీను,పురమ అండాలు అంజయ్య మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పండుగలా సన్న బియ్యం పంపిణీ.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 4.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల ద్వారా పేదలకు అందించే సన్న బియ్యం కార్యక్రమాన్ని శు క్రవారం మండల పరిధిలోని ప్రొద్దుటూరు వర్కట్ పల్లి గోల్నేపల్లి గ్రామాలలో రేషన్ డీలర్లు ఎర్ర కృష్ణారెడ్డి బీరెల్లి శోభారాణి ఏం బాలస్వామీలు ప్రతి రేషన్ షాప్ ను తోరణాలతో అలంకరించి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని అన్నారు. సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేయడం హర్షణీయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద బోయిన శ్రీను దుబ్బ అశోక్ బి రవీందర్ ఎల్ వెంకటేశం ఎం గిరిబాబు ఎం రవీందర్ రెడ్డి బి మైపాల్ జి విజయలక్ష్మి దైవ దినం జె యాదయ్య శ్రీ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ అంజయ్య బిక్షమయ్య లక్ష్మమ్మ లింగమ్మ రూపావతి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు

## కిండర్ కేర్ స్కూలును సందర్శించిన బార్ అసోసియేషన్



**పలమనేరు నియోజకవర్గం ఏప్రిల్ 4 సీకే న్యూస్.** మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ ఆదేశాల మేరకు...పలమనేర్ పట్టణంలో గల, కిండర్ కేర్ చిల్డ్రన్ స్కూలును పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు కార్యవర్గ సభ్యులు సందర్శించారు.
బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భాస్కర్ మాట్లాడుతూ ....పిల్లలకు అందిస్తున్న భోజన వసతులు, వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు వారికి ఉన్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు.ఏదైనా న్యాయపరంగా సహాయం కావాలంటే ఉచితంగా అందిస్తామని తెలిపారు.
ఈ న్యాయ విజ్ఞాన సదస్సు నందు, సీనియర్ న్యాయవాది సయ్యద్ మొహిదీన్, స్కూల్ సిబ్బంది మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ ఆధ్వర్యంలో భారీ అభినందన సభ

- 42 శాతం బీసీ రిజర్వేషన్ ఆమోదం అభినందనీయం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్



**సి కె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బీసీ మండల పట్టణ నియోజకవర్గస్థాయి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన ఓబిసి జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఈ సందర్భంగా పుచ్చకాయల వీరభద్రం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల బీసీ నాయకుల పట్ల ఈ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతస్తుందో మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో 56% ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదింపజేసి పార్లమెంట్లో కూడా ఆమోదింప చేయాలని ఇక్కడ ఆమోదించిన పత్రాన్ని పార్లమెంటుకు పంపిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కి, మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మరియు రాష్ట్ర మంత్రి మండలికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ సందర్భంగా బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ప్రాధాన్యత ఇది మరవలేనిది ఇది చరిత్రలో నిలిచిపోయే విషయం ఈరోజు బీసీలు తలెత్తుకు తిరిగేలాగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీరు బీసీ నాయకులుగా మేము హర్షిస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుకుంటూ జిల్లాలోని ఓ బి సి కాంగ్రెస్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయుటకు ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా పట్టణ మండల బ్లాక్ ఓ బి సి కాంగ్రెస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సభ గురించి సన్నాహక సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , టిపిసిసి ఉపాధ్యక్షులు నూతి సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు హాజరైనారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కొద్ది రోజులలో మన జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ బీసీల సభను జయప్రదం చేయాలని అందుకు సమిష్టిగా భారీ జనసమీకరణ చేయాలని బ్లాక్, మండల, పట్టణ మరియు మండల ఓబీసీ సెల్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేసినారు.దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని అసెంబ్లీ లో తీర్మానించినించటం అభినంద నీయమని అన్నారు.

## అక్రమ కేసులను ఎత్తివేయాలి.

- బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 04,** భద్రాచలం పట్టణంలోని శ్రీ కుంజా ధర్మా ఇంటి వద్ద జరిగిన ప్రెస్ మీట్ లో భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటాపురం బీజేపీ మండల అధ్యక్షులు రాజశేఖర్ పై నాటకీయంగా జరిగిన కుట్ర పరిణామాలు, కేసు నమోదు సంఘటనలను తీవ్రంగా ఖండించారు.

అలాగే బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఆదివాసీ నాయకులు కుంజా ధర్మా మాట్లాడుతూ ఈ నెల 30న వెంకటాపురం మండలం, చిరుతపల్లి గ్రామంలో రైతుల ఆత్మహత్యలతో మొదలయిన, నకిలీ విత్తనాలకు వ్యతిరేఖంగా జరుగుతున్న పోరాటాన్ని ప్రక్కదారి పట్టించేలా, ఆ పోరాటాన్ని ముందుండి నడిపిస్తున్న మా బీజేపీ నాయకుని మీద అవినీతి కాంగ్రెస్ నాయకుల అండతో, పోలీసులు కనీస విచారణ జరపకుండా, అక్రమంగా ఫోక్సో చట్టం కేసు నమోదు చేసి పోరాటాన్ని అణగ తొక్కే ప్రయత్నాలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఆదివాసీ రైతుల ఆత్మహత్యల సంఘటనపై విచారణకు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ విచ్చేస్తున్న సందర్భంగా ముందే సదరు నాయకులు పోరాటాన్ని నీరు కార్చి, నకిలీ విత్తనాలను అమ్మే వ్యాపారులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

కావునా జరిగిన సంఘటనపై పోలీసులు మరియు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, రాజశేఖర్ పై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని, రైతులకు ఎక్స్-గ్రేషియా చెల్లించాలని, నాసిరకం విత్తనాలను అమ్మే వ్యాపారులపై, కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాలు నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ మరియు బీజేపీ నాయకులు కన్నెధార వరప్రసాద్, ములిశెట్టి రామ్మోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, అల్లాడి వెంకటేశ్వర్లు, పిసి కేశవ్, శ్రీనివాస్ గౌడ్, కె ముక్తేశ్వరరావు, నిఖిల్, కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉంది.

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 04,** అయోధ్యలో వెలసిన రాముడు కంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమానికమని అటువంటి రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశించారు.

శుక్రవారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముల వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేయడాని కి వస్తున్నందున జిల్లా యంత్రాంగం సమన్వయంతో వారికి అప్పగించిన బాధ్యతలే కాకుండా తోటి అధికారుల బాధ్యతలు కూడా తీసుకొని వివిఐపీలకు, వీఐపీలకు,రామ భక్తులకు గాని, ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మర్యాదపూర్వకంగా ప్రవర్తించి అందరూ తనివి తీర కళ్యాణం తిలకించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. స్వామి వారి కళ్యాణం వైభవపేతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈనెల 06 వ తేదీన స్వామివారి కళ్యాణం ఉదయం 10:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని అలాగే ఏడవ తేదీన జరిగే మహా పట్టాభిషేకం ఉదయం 10:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి కళ్యాణం టికెట్లు దేవస్థానం సి ఆర్ ఓ కార్యాలయం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచామని, అలాగే ఆన్లైన్లో కొనుగోలు చేసుకోవడానికి ప్రత్యేకమైన యాప్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు, అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 50 బెడ్లు, ప్రత్యేక వార్డు మరియు పర్ణశాలతో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది సరిపడా మందులు అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. కళ్యాణం తిలకించడాని కి మండపాన్ని 26 సెక్టార్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సెక్టార్కు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, భక్తులకు మంచినీరు, మజ్జిగ పాకెట్లు, విఐపి సెక్టర్ మొదలుకొని భక్తులకు మంచినీళ్లు టాప్స్ ఏర్పాటు చేశామని మరియు పార్కింగ్ ప్రదేశాలతో పాటు ఏడు చోట్ల మరియు భద్రాచలం పట్టణంలో డ్రమ్ములు ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కరకట్ట ప్రదేశం నుండి కళ్యాణం జరుగు స్టేడియం, భద్రాచలం పట్టణం, దేవాలయం పరిసరాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా 35 చోట్ల 350 మంది గ్రామపంచాయతీ లేబర్ ను అందుబాటులో ఉంచామని అన్నారు. స్వామివారి తలంబ్రాలు పంపిణీకి 80 కౌంటర్లు, లడ్డూలు సరఫరాకు 19 కౌంటర్లు, ప్రతిరోజు లక్షన్నర లడ్లు, భక్తులకు అందించేలా చర్యలు తీసుకున్నామని, ఈ సంవత్సరం భక్తులకు తలంబ్రాలు కొరత కాకుండా 200 క్వింటాళ్లు తయారుచేసి సిద్ధంగా ఉంచామని అన్నారు. కళ్యాణానికి తెలంగాణ సీఎం వస్తున్నందున బిపిఎల్ లో మూడు చోట్ల హెలిపాడ్లతోపాటు అదనంగా టొబాకో బోర్డులో కూడా హెలిప్యాడ్ సిద్ధంగా ఉంచుకోవాలని, భారీ కేడింగ్ తో పాటు సారపాక నుండి కళ్యాణ మండపం వరకు రోడ్డుకి ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించుకోవాలని, గ్రామపంచాయతీ వారి సహకారంతో రోడ్డు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. కళ్యాణము మరియు పట్టాభిషేకం అయిపోయే వరకు విద్యుత్ సమస్య రాకుండా చూసుకోవాలని, అవసరమైతే 500 కెపాసిటీ గల కెవి టు జనరేటర్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని, రిస్క్ బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని, స్త్రీలు బట్టలు మార్చుకునే షెల్టర్లు ఏర్పాటు చేయాలని, పర్ణశాలలో కూడా భద్రాచలంలో చేసిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ శాఖ వారికి ఆదేశించారు. టిఎస్ఆర్టిసి ద్వారా భక్తులకు ఉదయం నుంచే కళ్యాణమండపం వచ్చే విధంగా బస్సులు నడిపించాలని అన్నారు. కళ్యాణము పట్టాభిషేకం అయిపోయే వరకు భద్రాచలంతో పాటు సారపాక ఏటపాకలలో ఉన్న బార్ షాపులు అన్ని మూయించాలని, భద్రాచలం కు వచ్చే ప్రతి వాహనమును క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్సైజ్ శాఖ వారికి ఆదేశించారు. భద్రాచలంకు వచ్చే భక్తులు హోటల్లో కానీ రోడ్ల పైన గాని దొరికే తినుబండారాలు నాసిరకంగా ఉండకుండా చూడవలసిన బాధ్యత ఫుడ్ ఇన్ స్పెక్టర్ పై ఉన్నందున ప్రతిరోజు చెక్ చేస్తూ ఉండాలని అన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా ఫైర్ ఇంజన్లు కళ్యాణ మండపం మొదలుకొని ముఖ్యమైన కూడళ్లలో అందుబాటులో ఉంచి పట్టణం మొత్తం పహారా కాస్తూ ఉండాలని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సరైన సమాచారం తెలిసే విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అధికారులందరూ తమకు అప్పగించిన బాధ్యతలను కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు మన బంధువుల మాదిరిగా భావించి వారికి ఎటువంటి లోటుపాట్లు జరగకుండా శ్రద్ధ తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ పోదాం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, ఈవో రమాదేవి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఓఎక్స్ వై ఈవి షోరూం ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె. రవికుమార్ గౌడ్



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి(శ్రీనివాస్) ఏప్రిల్ 4** స్థానిక మండల కేంద్రం తంగడిపల్లి రోడ్ లో ఏర్పాటు చేసిన నూతన ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిధులకు కంపనీ డైరెక్టర్స్ బోయ రాకేష్ , ఎస్.కె ఖాదర్ లు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి అతిధులు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో విపరీత వాతావరణ కాలుష్యంలో భాగంగా ప్రజలు కాలుష్య నివారణనే ధ్యేయంగా ఇలాంటి ఎలక్ట్రిక్ వాహనాల పై దృష్టి పెంచి కాలుష్యం నివారణకు దోహదపడాలన్నారు. రాబోయే కాలంలో వాతావరణం బాగుండాలంటే విద్యుత్ వాహనాలను కొనుగోలు చేయాలనీ, ఈ వాహనాల ఉపయోగంలో ప్రతి ఒక్కరికి డబ్బులు ఆదా చేయడంతో పాటు పర్యావరణన్ని కాపాడే వారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్, విరమళ్ళ వెంకటేష్ గౌడ్, బడేటి సత్యనారాయణ, ఉష్కాగుల నాగరాజు, చలమంద రాజు, తుర్పింటి రవి,కడగంచి రాజేష్, ఎండి యూసఫ్,బోయ లింగస్వామి,ఆరుట్ల లింగస్వామి బైరు శేఖర్,తదితరులు పాల్గొన్నారు.




## అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి సీతక్క

- నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తాం
- వర్షాల వల్ల తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- వర్షం వలన నష్టపోయిన పంటను అంచనా వేసి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు
- వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి ఫోన్ చేసి జరిగిన నష్టం గురించి వివరించి తక్షణ నష్ట పరిహారం కావాలని కోరారు
- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, జరిగిన పంట నష్టానికి నష్ట పరిహారం అందిస్తాం, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం...



**సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్:** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని అమృతండా, లక్ష్మీపూర్, కర్లపల్లి మరియు చంద్రుతండా గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన పంటపొలాలను తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క పరిశీలించి అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. అలాగే వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి ఫోన్ చేసి జరిగిన పంట నష్టాన్ని వివరించి నష్టపరిహారం ఇవ్వాలని కోరగా తక్షణమే నష్ట పరిహారం ఇస్తామని హామీ మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు.

ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ నిన్న కురిసిన అకాల వర్షం వలన గోవిందరావుపేట మండలంలోని అమృతండ, లక్ష్మీపూర్, కర్లపల్లి, చంద్రుతండా గ్రామల్లోని కోతకు వచ్చిన వరి పంట వడగండ్ల వానకు ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని, నీటిపాలు అయిన పంట పొలాలను పరిశీలించి వెంటనే వ్యవసాయ అధికారులకు పంట నష్టం అంచనా వేసి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఫోన్ చేసి జరిగిన పంట నష్టం గురించి వివరించి తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని, తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, టీపీసీసీ సభ్యులు మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ మరియు తదితర మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుంది

- దళారులను నమ్మి మోసపోవద్దు
- వేములపల్లి తహసిల్దార్ పుష్పలత





**వేములపల్లి సికే న్యూస్ ప్రతినిధి మార్చి 4 :** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వేములపల్లి తహసిల్దార్ పుష్పలత పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం అమనగల్లు,లక్ష్మీదేవి గూడెం గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో తీసుకువచ్చి మంచి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ధాన్యాన్ని రైతులు దళారులకు విక్రయించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో కనీసం మద్దతు ధర ఏ గ్రేడ్ రకం 2320, సాధారణ రకం 2300 రూపాయలుగా నిర్ణయించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన సన్నధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ ఇస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చేటప్పుడు పట్టాదారు పాస్ బుక్,ఆధార్ కార్డ్,పాన్ కార్డ్,బ్యాంక్ అకౌంట్,ఫోన్ నెంబర్ తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలికాంతారెడ్డి,పుట్టల కురుపయ్య, నాగవల్లి మధు,వల్లంపట్ల ప్రవీణ్,పిల్లల సందీప్ నాయుడు,సత్తిరెడ్డి,గంట కృష్ణయ్య,సలికొలిమిల బిక్షమాచారి, మెరుగు జానీ,ముత్యాల రవి,కోలా పెద్ద సైదులు,ముత్యాల యుగంధర్,మేక మాణిక్యం, వంగాల వెంకన్న,గంట నరసయ్య,ఏపిఎం నజీరుద్దీన్,ఏఈఓ మల్సూర్, సీసీ రమణయ్య, %శ్రీ%ఐకెపి నిర్వాహకులు,హమలీలు తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపాలెం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం






**వేములపల్లి సికె న్యూస్ ప్రతినిధి మార్చి 4**

వేములపల్లి మండల పరిధిలోని సెట్టిపాలెం గ్రామంలో శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లా వెంకన్న ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల సమక్షంలో పేద ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలికాంతారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ పల్లా వీరయ్య హాజరయ్యారు ఈ సందర్భంగ నాయకులు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనటువంటి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం రేవంత రెడ్డి ప్రభుత్వం ఒక్కటే సన్న బియ్యం ఇస్తున్నారని ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో పేద ప్రజల కళ్ళలో ఆనందం కనపడుతుందని ఈ కార్యక్రమంతో పేద ప్రజలకు సహాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటేనని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మరియు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# పోతుస్వామి కుటుంబానికి ఆసరాగా నిలుద్దాం!

## దక్షిణ వైసిపి శ్రేణులకు వాసుపల్లి పిలుపు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 04 :** ఇటీవల అకాల మృతి చెందిన దక్షిణ నియోజకవర్గంలో 37వ వార్డు వైసిపి సీనియర్ నాయకుడు నొల్లు పోతు స్వామి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ వైసిపి బృందం అండగా నిలుస్తున్నారు. ఈ మేరకు ఆశీలమెట్ట కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గం వైసీపీ నాయకులు వాసుపల్లి గణేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా వాసుపల్లి కి దక్షిణ వైసిపి వార్డు అధ్యక్షులు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో అంతా కలిసి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీకి పూర్వవైభవం రావాలన్నారు. అలాగే మనతోపాటు పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన 37వ వార్డు వైసిపి అధ్యక్షుడు నోళ్ల పోతుస్వామి (పోతురాజు) మృతి ఆ కుటుంబానికే కాదు పార్టీ కి కూడా తీరని లోటు అన్నారు. వైసీపీ బ్లడ్ నర నరాల్లో నింపుకున్న అటువంటి కార్యకర్తలకు నాయకులకు అండగా ఉండడం మన బాధ్యత అని అన్నారు. పార్టీతోపాటు మనమంతా ఆ కుటుంబానికి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం వైసిపి వార్డు నాయకులు మాట్లాడుతూ దక్షిణ ప్రజలకు, వైసిపి నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉండే వాసుపల్లి గణేష్ కుమార్ ఇచ్చిన పిలుపుకు తామంత సహకారం అందిస్తామన్నారు. అలాగే వాసుపల్లి గణేష్ కుమార్ ఇటీవలే నొల్లుపోతు రాజు భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందించిన సంగతి తెల్సిందేనన్నారు. దక్షణ నియోజక వర్గం లో మళ్ళీ వాసుపల్లి సేవలు విస్తృతమయ్యేలా వైసిపి అధికారంలోకి తీసుకువచ్చేలా తామంతా కృషి చేస్తామని తెలిపారు. 29వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,30వ వార్డ్ అధ్యక్షులు దశమంతలు మాణిక్యాలరావు, 31వ వార్డ్ మరియు సౌత్ ఆర్ టీ ఐ అధ్యక్షులు దొడ్డి బాపుఆనంద్, 33వ వార్డ్ అధ్యక్షులు ముట్టబతుల రమేష్, 35వ అధ్యక్షులు ఆలుపన కనకరెడ్డి, 39 వ వార్డ్ మరియు సౌత్ బూత్ కమిటి అధ్యక్షులు ముజీబ్ ఖాన్, 42 వ వార్డ్ అధ్యక్షులు భీశెట్టి ప్రసాద్,సౌత్ కల్చరల్ వింగ్ అధ్యక్షులు సూర్య నాయుడు, చంద్ర మౌళి, అజయ్,వాసుపల్లి రాజు, చేపల రాజు, సాగర్,రామరాజు, చింతకాయల వాసు, దూడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయాన్ని పరిశీలించిన జెడ్పి సీఈవో ఎల్లయ్య




**ఏప్రిల్ 04 ( సీ కే న్యూస్) చేగుంట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి రాజీవ్ యువ వికాస యోజన పథకం దరఖాస్తులను సేకరించడంలో వినియోగదారుల నుంచి తగు జాగ్రత్తలు పాటించి దరఖాస్తు స్వీకరించాలని జెడ్పి సీఈవో ఎల్లయ్య పేర్కొన్నారు. చేగుంట ఎంపీడీఓ కార్యాలయం సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

రాజీవ్ యువ వికాసం

దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ను తగు జాగ్రత్తగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏం పి డి ఓ చిన్నరెడ్డి, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగరాజుపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి తరలి రండి .

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు గంధ మల్ల బాలయ్య మల్లమ్మ గౌడ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 4.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గంధ మల్ల బాలయ్య గౌడ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు,గంధమల్ల మల్లమ్మ మీడియాతో మాట్లాడుతూ, ఈనెల 6వ తారీఖున లింగరాజు పెల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగునని, కావున భక్తులంతా విచ్చేసి కళ్యాణ మహోత్సవము తిలకించి, స్వామివారి మహా ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందగలరని మీడియాతో గ్రామ ప్రజలను కోరుతూ మాట్లాడినారు.

# భద్రాద్రి కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ నిరశన.

- 10 నెలల గా మినీ అంగన్వాడీ టీచర్లు పూర్తి వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఎగణామం పై తీవ్ర అసంతృప్తి.
- మంత్రి సీతక్క తొలి సంతకం అమలకు మోక్షం లేదా.
- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ విమర్శ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 04,** తెలంగాణ రాష్టం లో ఐసీడియస్ లో మినీ అంగన్వాడీ కేంద్రాలు లో పని చేస్తున్న టీచర్స్ రెండు రకాల పనులు వర్కర్ పని, టీచర్స్ పనులు చేస్తున్న సందర్భంగా అనేక పోరాటాలు నేపథ్యంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో లో 24 రోజుల సమ్మె భాగంగా కెసిఆర్. మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యమంత్రి 4వేల మినీ కేంద్రాలు మెయిన్ కేంద్రాలు గా ప్రమోట్ చేస్తూ కేంద్రం ప్రభుత్వం కి లేఖ ఇచ్చి అనుమతి పొందిన సమయం లో ఎన్నికలు కోడ్ రావటం ప్రభుత్వం మార్పు జరిగి నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావటం తో ఐసీడియస్ శాఖ మంత్రి సీతక్క ప్రమాణం అనంతరం తొలి సంతకం మినీ అంగన్వాడీ కేంద్రాలు ని మెయిన్ సెంటర్ లగ ప్రమోట్ చెసి జీవో ఇచ్చి అట్టి పదోన్నతి పొందిన వారికీ మంత్రులు, ఎంఎల్ఏ లు చేతులు మీదుగా ప్రమోషన్ కాపీ లు అందించారు పెరిగిన వేతనం 4 నెలలు పాటు 7650 నుండి 13650 రూపాయలు పెంచి ఇచ్చారు అని ఆ తరువాత నుండి గత 10 నెలలు గా పెంచిన జీతం 13650 ఇవ్వకుండా మల్ల హాఫ్ జీతం 7650 రూపాయలు ఇస్తున్నారు అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వం తప్పుడు చర్యల ను తప్పు బట్టారు.

మంత్రి సీతక్క తోలి సంతకం కి ప్రభుత్వం లో విలువ లేదా అని ప్రశ్నించారు,

తక్షణమే పెండింగ్ జీతాలు ఏరియర్స్ తో పాటు ప్రతి నెల నెల పెరిగిన గౌరవ వేతనం అమలు పర్చాలి అని ప్రభుత్వం కి విజ్ఞప్తి చేశారు. బిల్ ఓ డ్యూటీ రద్దు చేయాలి అని కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు ని జి ఓ ను అమలు పర్చాలి అని, పెండింగ్ బిల్స్ తక్షణమే చెల్లించాలి అని కోరినారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కి. జిల్లా ఐసీడియస్ పిడి కి సమస్యలు పై వినతి పత్రం అందించారు.

ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గోనే మణి. జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ, విజయ, సరస్వతి. భారతి, నీరజ, వినోద, లలిత, సరోజని, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ నిర్మాణంతో నిరంతర విద్యుత్ సరఫరా....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- నేలకొండపల్లి మండలం అనంతనగర్ గ్రామంలో 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -04 :** సబ్ స్టేషన్ నిర్మాణంతో నిరంతర విద్యుత్ సరఫరా బలోపేతం అవుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

శుక్రవారం మంత్రి నేలకొండపల్లి మండలం అనంతనగర్ లో 2 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్ర పనులకు శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు, గృహ అవసరాలకు పారిశ్రామిక అవసరాలకు నాణ్యమైన విద్యుత్ తో పాటు, ఎటువంటి కరెంట్ కోతలు లేకుండా ఉండేందుకు సబ్ స్టేషన్ లను మంజూరు చేసినట్లు అన్నారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసుకుని ప్రారంభించుకుంటామని మంత్రి తెలిపారు.

రాష్ట్రం అప్పులలో ఉన్నప్పటికీ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, పేదల కన్నీళ్ళు తుడిచేందుకు పని చేస్తున్నామని అన్నారు. యాసంగిలో పండించిన సన్న వడ్లకు కూడా వానాకాలం లాగా క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. శ్రీరామ నవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, మొదటి దశలో బహు పేదలు నిర్మాణం చేసుకొని ఆ పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు. రేషన్ కార్డుదారులకు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, త్వరలో తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం పంపిణీ. ప్రభుత్వ లక్ష్యం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 04.** వలిగొండ ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం మండల పరిధిలోని ఎదుళ్లగూడెం. వెలువర్తి. గోపరాజుపల్లి. గ్రామాలలో రేషన్ డీలర్లు మునుకుంట్ల వెంకులు, వల్లమాల రత్నయ్య, కడవేరి నరసింహ, ప్రతి రేషన్ షాపును తోరణాలతో అలంకరించి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్లకార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెలా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉక్కుర్తి స్వామి,,కొంతం శ్రీనివాస్ గూడూరు వెంకట్ రెడ్డి కొంతం లావణ్య ములుపోజు మాలతి సలిగంజి బిక్షపతి స్వామి మల్లారెడ్డి రమేష్ గోపాల్ స్వామి పృద్వి పద్మా రెడ్డి నవనీత నానమాల ఉప్పలయ్య ఎడవల్లి యాదయ్య అంజయ్య వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరూ సద్వినియోగ పరచుకోవాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 04,జిల్లాలోని బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్ మరియు (ఈ బి సి, ఈ డబ్ల్యూ ఎస్) నిరుద్యోగులైన యువతీ, యువకులు రాజీవ్ యువ వికాసం పథకానికి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పథకమునకు బీసీ, ఎంబీసీ(సంచార జాతుల వారు) బీసీ, ఫెడరేషన్ (రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, బట్రాజు, కృష్ణ బలిజ/పూసల సగర/ఉప్పర, వాల్మీకి/బోయ, కుమ్మరి/శాలివాహన, విశ్వబ్రాహ్మణ, మేదర, కల్లుగీత కార్మికులు, గంగపుత్ర, పెరిక, పద్మశాలి, మేర, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ మరియు లింగాయత్) కులాలకు చెందిన వారు అర్హులని, రాజీవ్ యువ వికాసం ద్వారా యువతీ, యువకులు ఆర్థిక అభివృద్ధి మరియు స్వయం ఉపాధిని పెంపొందించుకునే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అందుకు ఈ కులాల వారు %స్త్రశీఎఎఎంఅశీష.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

ఈ పథకమునకు దరఖాస్తులు చేసుకొని అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరంల నుండి 55 సంవత్సరంల వరకు (వ్యవసాయ సంబంధ వృత్తులకు 60 సంవత్సరములు) జులై 1 నుండి, 2025 నాటి వరకు) నిండి ఉండాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము (గ్రామీణ ప్రాంతం వారికి రూ. 1,50,000/లు, మరియు పట్టణ ప్రాంతం వారికి రూ. 2,00,000/-లు ఉండాలని, ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని, దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రము జత పరచాలని, వ్యవసాయ ఆధారిత వృత్తులకు పట్టేదారు పాసుపుస్తకం జత చేయాలని, ట్రాన్స్పోర్ట్ సెక్టార్ (ఆటో, అప్పి ఆటో) వారు పర్మినెంట్ లైసెన్స్ జతపరచాలని,




అలాగే దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, కులం మరియు ఆదాయ ధృవీకరణ పత్రములు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, పాన్ కార్డు జత చేసి ఈ నెల 14 వ తారీఖు వరకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులుకొని, గ్రామీణ ప్రాంతం వారైతే మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలోనూ, పట్టణ ప్రాంతం వారు అయితే మున్సిపాలిటీ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించాలని అన్నారు.

ఈ పథకాల కింద సబ్సిడీ యూనిట్ విలువ 50 వేల యూనిట్కు 100% సబ్సిడీ ఉంటుందని, 50,001 నుండి లక్ష రూపాయల యూనిట్కు 90 శాతం సబ్సిడీ, 10% బ్యాంకు రుణము, 1,00,001 నుండి 2 లక్షల యూనిట్కు 80% సబ్సిడీ 20% బ్యాంకు రుణం,2,00,001 నుండి నాలుగు లక్షల యూనిట్కు 70% సబ్సిడీ 30% బ్యాంకు రుణం లభిస్తుందని, మైనర్ ఇరిగేషన్ యూనిట్కు 100% సబ్సిడీ ఉంటుందని ఆయన అన్నారు.

కావున ఈ సదవకాశాన్ని నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతి, యువకులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# అత్యాధునిక వసతులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి పటిష్ట చర్యలు.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన
- నాణ్యమైన ప్రమాణాలతో విద్యార్థులకు విద్యా బోధనకు అవకాశం...
- వైరా పట్టణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంకు అనువైన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -04:విద్య ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు, విద్యార్థులకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

వైరా అసెంబ్లీ నియోజకవర్గంలో మెదటి విడతలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా శుక్రవారం వైరా పట్టణంలో నూతనంగా నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కు అనువైన స్థలాలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ముందుగా కే.వి.సి.ఎం కళాశాల, తరువాత తెలంగాణ గురుకుల పాఠశాలలను తిరిగి విశాలమైన భవనాలు, ప్లే గ్రౌండ్ లకు సరిపడ స్థలం కోసం సాధ్యసాధ్యలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారా వేలకు పైగా విద్యార్థులు విద్య అభ్యసిస్తారని దానికి అనుగుణంగా అనువైన స్థలం ను సిద్ధం చేయాలని అన్నారు.

పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడం ముఖ్యమని, ఇందులో భాగంగా మౌళిక వసతులు, ప్రభుత్వం ఆలోచనతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని, క్రీడలు ఆడేందుకు వీలుగా విశాలమైన మైదానాలు, కోర్టులు ఏర్పాటు కు అనువైన స్థలం ను ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని కలెక్టర్ అన్నారు.

ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, వైరా తహసీల్దార్ శ్రీనివాసరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- శ్రీ రామనవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- రాబోయే 7 రోజుల్లో పేదలకు రేషన్ కార్డులు మంజూరు
- పాలేరు నియోజకవర్గం పరిధిలో 950 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులు
- నేలకొండపల్లి మండలం కట్టుకాచారంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ - 04 :ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ రోడ్డు నిర్మాణ పనులను 10 రోజులలో ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం కట్టుకాచారంలో పర్యటించి ప్లాన్ నిధులు 3 కోట్లతో చేపట్టిన రాయగూడెం - తక్కెళ్లపాడు వయా కట్టుకాచారం రహదారి వరకు చేపట్టిన రోడ్డు అభివృద్ధి, పటిష్ట పరచు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత సెప్టెంబర్ నెలలో రికార్డు స్థాయిలో కురిసిన వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, రోడ్లు దెబ్బతిన్నాయని, తాత్కాలిక రోడ్ల మరమ్మత్తు, విద్యుత్ లైన్ లు పునరుద్ధరణ, ఇండ్లలోకి నీరు వచ్చిన కుటుంబాలకు పరిహారం, ఇసుక మేటలు వచ్చిన పొలాలకు సైతం నష్ట పరిహారం అందించామని అన్నారు.

పాలేరు నియోజకవర్గం పరిధిలో 950 కోట్ల పైగా రోడ్డు పనులు మంజూరు చేశామని అన్నారు. జంక్షన్ నుంచి కట్టుకాచారం వరకు 3 కోట్లతో చేపట్టిన రోడ్డు పనులకు టెండర్లు పూర్తి చేశామని, రాబోయే 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కట్టుకాచారం నుంచి బుట్లగుంట వాగు వరకు 2.5 కోట్లతో రోడ్డు పనులు మంజూరు చేశామని అన్నారు. కట్టుకాచారం నుంచి తక్కెలపాడుకు 2 కోట్లు, గ్రామంలో అంతర్గత సిసి రోడ్లకు 41.5 లక్షలు మంజూరు చేశామని, రోడ్డు నిర్వహణకు కోటి 68 లక్షలు, గ్రామం మొత్తం మీద 6 కోట్ల 61 లక్షల పనులు మంజూరు చేశామని, వీటిని 10 నుంచి 15 రోజుల వ్యవధిలో ప్రారంభిస్తామని అన్నారు.రోడ్డు నిర్మాణం పూర్తి కాగానే బస్సు మంజూరు చేస్తామని అన్నారు. రాబోయే వారం రోజుల్లో రేషన్ కార్డులను మంజూరు చేస్తామని అన్నారు. రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. శ్రీరామ నవమి తర్వాత బహు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 671 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి బోనస్ అందించామని అన్నారు.

గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని అన్నారు. యాసంగి లో కూడా రైతులు పండించిన ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ మానిక్ రావు, ఎంపిడివో ఎర్రయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం....



**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -04 : మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

శుక్రవారం మంత్రి కూసుమంచి లోని తన క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూ ఢిల్లీ ఆర్థిక సహాయంతో, ఖమ్మం జిల్లా మత్స్యకార గిరిజనుల అభివృద్ధి కొరకు పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో 3 రోజుల శిక్షణ తో పాటు, వారి ఆర్థిక అభివృద్ధి, చేపల పట్టుబడి కోసం వలలు తదితర సామాగ్రి కలిపి ఒక్కొక్కరికి 8 వేల 500 రూపాయల విలువ చేసే సామాగ్రి చొప్పున 50 మంది గిరిజన మత్స్యకారులకు మంత్రి అందజేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అన్ని రకాలుగా అండదండలుగా ఉంటుందని అన్నారు. దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు అందజేశారు. దివ్యాంగ సోదరులకు గతంలోనే మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రాష్ట్రంలోని దివ్యాంగులందరికీ వాహనాలు భవిష్యత్తులో అందిస్తుందని అన్నారు.

అనంతరం కూసుమంచిలో 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి లోను సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తాం...

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 4 దశల్లో ఇందిరమ్మ ఇండ్ల సహాయం గ్రీన్ చానల్ ద్వారా విడుదల
- నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -04 :యాసంగి పంట కొనుగోళ్ల సమయంలోనూ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు, యువత, రైతుల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని అన్నారు. గత పాలకులు రాష్ట్రంపై అప్పుల భారం మోపినప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 671 కోట్ల రూపాయలు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని, గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల కోట్ల రైతుబంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించామని అన్నారు.

గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని అన్నారు. యాసంగి లో కూడా రైతుల పండించిన ధాన్యానికి 500 రూపాయల బోనస్ బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. మిల్లర్లు రైతుల నుండి తరుగు పేర అర కిలో తగ్గించిన కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

శ్రీరామ నవమి నుంచి ఇందిరమ్మ ఇళ్లను రాజకీయాలకతీతంగా అర్హులందరికీ మొదటి దశలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రీన్ చానల్ ద్వారా 4 దశలలో నిధుల విడుదల జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, నేలకొండపల్లి మండల తహసీల్దార్ మానిక్ రావు, ఎంపిడివో ఎర్రయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి.....

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
- 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా
- నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్రూటిని వేగవంతం చేయాలి
- సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సి.ఎస్.




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -04:రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు.

మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు.

రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.

13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు.

ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్రూటిని వేగవంతం చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**పూజా హెగ్డే ఇన్‌స్టాగ్రామ్‌లో సొగసైన ఫ్యాషన్‌లో మెరిసింది**



# స్టార్ తమ్ముడు ఇంత గ్యాప్ ఐతే ఎలా..?



కోలీవుడ్ స్టార్ కార్తి సినిమాల విషయంలో కాస్త స్లో అవుతున్నాడు. స్టార్ సినిమాలు వందల కోట్ల బడ్జెట్ అంటే ఆ సినిమాలకు కనీసం రెండేళ్లు పడుతుంది. కార్తి ప్రస్తుతం అలాంటి సినిమాలు చేయట్లేదు. మీడియం రేంజ్ బడ్జెట్ తోనే సినిమాలు చేస్తున్నాడు. లాస్ట్ ఇయర్ మేయళగన్ సినిమా ఒక్కటే చేశాడు. సూర్య కంగువ సినిమాలో కూడా సర్ ప్రైజింగ్ రోల్ చేశాడు కానీ అది క్యామియో రోల్ కిందకే వస్తుంది. 2023 లో కూడా కార్తి పి.ఎస్ 2, జపాన్ సినిమాలతో వచ్చాడు. ఐతే ఆ రెండు సినిమాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. లాస్ట్ ఇయర్ వచ్చిన మేయళగన్ అదే సత్యం సుందరం సినిమా సక్సెస్ సాధించింది. ప్రస్తుతం సర్దార్ 2 సినిమా చేస్తున్నాడు కార్తి. ఆ సినిమా షూటింగ్ పూర్తై పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుంది. ఈ సినిమాతో పాటు వా వాతియార్ కూడా రానుంది. ఈ రెండు సినిమాలు కార్తి ఫ్యాన్స్ ని అలరించనున్నాయి. ఐతే కార్తి సినిమా సినిమాకు చాలా గ్యాప్ తీసుకుంటున్నాడు అన్న కంప్లైంట్ వస్తుంది. ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా తీసి అలా ఆడియన్స్ ముందుకు రావడం కన్నా కరెంట్ హిట్ టార్గెట్ తో వస్తే బాగుంటుందని కార్తి భావిస్తున్నాడు. అందుకే కార్తి సినిమాలు కాస్త లేట్ అవుతూ వస్తున్నాయి. త్వరలో రాబోతున్న రెండు సినిమాలు కూడా భారీ అంచనాలతో వస్తున్నాయి. ఇక ఎప్పటి నుంచో తెలుగు స్ట్రైట్ సినిమా కోసం కార్తి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ అందులో ఏది వర్క్ అవుట్ కాలేదు. కార్తి కి తెలుగులో క్రేజీ ఫ్యాన్స్ ఉన్నారు. ఇక్కడ స్టార్ రేంజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఇక్క కార్తి తెలుగు సినిమా చేస్తే చూడాలని కొన్నాళ్లుగా ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. కార్తి అలాంటి ప్రయత్నాలు చేయాలని చూస్తున్నా తనని మెప్పించే కథలు రావట్లేదని టాక్. మరి కార్తి నెక్స్ట్ స్టెప్ ఏంటి తెలుగులో ఎప్పుడు సినిమాలు చేస్తాడన్నది తెలియాల్సి ఉంది. కార్తి లోకేష్ కనకరాజ్ కాంబోలో వచ్చిన ఖైదీ సూపర్ హిట్ కాగా త్వరలో ఖైదీ 2 సెట్స్ మీదకు వెళ్తుందని టాక్. ఐతే ఈ సినిమాపై తెలుగులో కూడా క్రేజీ ఫ్యాన్స్ ఉన్నారు. అందుకే లోకేష్ కేవలం తమిళ ఆడియన్స్ ని మాత్రమే కాకుండా తెలుగు ఆడియన్స్ ని దృష్టిలో ఉంచుకుని కూడా స్టోరీ రాసుకున్నట్టు తెలుస్తుంది.

# ఇక నితిన్ 'తమ్ముడు'.. ఏం చేస్తాడో?



స్టార్ హీరో నితిన్ వరుసగా చేసిన ప్రయోగాలు ఫలించకపోవడంతో బాక్సాఫీస్ వద్ద కాస్త వెనకబడినట్టు కనిపిస్తున్నారు. నితిన్ కెరీర్ లో ఫ్లాప్స్ కొత్తేమి కాదు. ఒక దశలో కెరీర్ ముగిసింది అనుకున్న టైమ్ లో ఒక్కసారిగా బౌన్స్ బ్యాక్ అయిన సందర్భాలు ఉన్నాయి. కానీ ఈ రోజుల్లో పరిస్థితులు కాస్త భిన్నంగా ఉన్నాయి. ఆడియెన్స్ రెగ్యులర్ సినిమాలను పెద్దగా ఇష్టపడడం లేదనే సంకేతం నితిన్ ఇంకా ఎక్కించుకోలేదా అనే కామెంట్స్ కూడా వస్తున్నాయి. లేటెస్ట్ గా విడుదలైన 'రాబిన్ హుడ్' చిత్రం మంచి ప్రమోషన్, స్టార్లు గెస్ట్‌లా రావడం, యూత్ కంటెంట్ అన్నీ ఉన్నప్పటికీ థియేటర్లలో అసలైన ఎఫెక్ట్ చూపించలేకపోయింది. డైరెక్టర్ వెంకీ కుడుముల నుంచి మళ్ళీ హిట్ వస్తుందనుకున్న ప్రేక్షకుల్లోనూ అసంతృప్తి ఎక్కువగా కనిపిస్తోంది. దీంతో నితిన్ తదుపరి ప్రాజెక్ట్‌పై ఫోకస్ మళ్లింది. ఇప్పుడు ఆయన చేస్తున్న 'తమ్ముడు' సినిమా అంచనాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. ఈ చిత్రాన్ని స్టార్ నిర్మాత దిల్ రాజు భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ప్రేక్షకులని విభిన్నంగా ఆకట్టుకునేలా వస్తుందన్న బజ్ ఇండస్ట్రీలో గట్టిగా వినిపిస్తోంది. గతంలో 'వకీల్ సాబ్'తో మంచి టాక్ తెచ్చుకున్న వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తమ్ముడు చిత్రంలో నితిన్, సీనియర్ నటి లయ అక్క పాత్రల్లో కనిపించనున్నారు. ఇది పూర్తిగా ఫ్యామిలీ ఎమోషన్‌తో నడిచే కథ అని తెలుస్తోంది. ఇందులో కాంతార ఫేమ్ సప్తమి గౌడ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఓ కీలక యాక్షన్ ఎపిసోడ్ కోసం రెండు కోట్ల రూపాయల బడ్జెట్ వేశారన్న వార్తలు కూడా హాట్ టాపిక్ అయ్యాయి. ఇదిలా ఉంటే, ఇప్పుడంతా ఈ సినిమా విడుదలపై దృష్టి పెట్టింది. ఇన్‌సైడ్ టాక్ ప్రకారం, దర్శకుడు వేణు శ్రీరామ్ మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసి చివరి దశ పనులలో బిజీగా ఉన్నట్టు సమాచారం. ముందుగా వేసవి రిలీజ్ ప్లాన్ చేసిన ఈ సినిమా, తాజాగా మే 9వ తేదీ కోసం మేకర్స్ చూస్తున్నట్టు ఫిల్మ్ నగర్ టాక్. అదే రోజున విడుదల కావాల్సిన హరిహర వీరమల్లు వాయిదా పడే అవకాశం ఉండటంతో తమ్ముడుని ఆ డేట్‌కి మార్చే యోచనలో ఉన్నట్టు చెబుతున్నారు. మరొకవైపు, బాక్సాఫీస్ వద్ద నితిన్ తిరిగి ఫామ్‌లోకి రావడానికి ఇదే బాగా వర్క్ అవుతుందన్న నమ్మకం ఉంది. గతంలో వచ్చిన ఫ్లాపుల వలన మార్కెట్‌లో డామేజ్ తలెత్తినప్పటికీ, తమ్ముడు కంటెంట్ బలంగా ఉంటే తిరిగి గేమ్‌లోకి రావచ్చు. ట్రైలర్‌కి రెస్పాన్స్ బాగుంటే, అంచనాలు మళ్లీ పెరిగే ఛాన్సుంది. దిల్ రాజు కూడా ఈ సినిమాపై పూర్తి నమ్మకంతో ఉన్నట్టు సమాచారం. మొత్తానికి నితిన్ కోసం 'తమ్ముడు' ఓ కీలక మలుపు కావొచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఒకవేళ మే 9న ఈ సినిమా వచ్చి హిట్ అయితే, అది మిగతా ప్రాజెక్టులపై కూడా ప్రభావం చూపించవచ్చు. దర్శకుడు వేణు శ్రీరామ్ కూడా హిట్ కోసం ఎదురుచూస్తుండటంతో, ఈ సినిమా నుంచి మంచి ఫలితం రాకపోతే అతనికి కూడా కష్టమే. మరి తమ్ముడు సెంటిమెంట్ ఎంతవరకు కలిసొస్తుందో చూడాలి.

**స్ఫుటమైన వైట్ లుక్‌లో శ్రీలీల**

